

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్ నాయక్‌ను సన్మానిస్తున్న యూనియన్ సభ్యులు

# కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఖానాపూర్ టౌన్, అక్టోబర్1 : కార్మికుల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయమని ఖానాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్ అన్నారు. పట్టణ ట్రాలీ ఆటో యూనియన్ సంఘం సభ్యులు ఆదివారం ఆయనను తన నివాసంలో కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జాన్సన్ నాయక్ మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయంలో కార్మికుల జీవితాలు దుర్భరంగా ఉండేవన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కార్మికుల కోసం సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో మరోసారి బీఆర్ఎస్ పార్టీకే ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ సభ్యులు నారాయణ, నరేశ్, రవి, మల్లేశ్ తదితరులున్నారు.

# సంఘాన్ని బలోపేతం చేసుకుందాం



పెరిక సంఘం జిల్లా అధ్యక్షుడిని సన్మానిస్తున్న ఆ సంఘం నాయకులు

దస్తురాబాద్,అక్టోబర్ 1 : ఐక్యంగా ఉండి సంఘాన్ని బలోపేతం చేసుకుందామని పెరిక సంఘం జిల్లా అధ్యక్షుడు చుంచు భూమన్న పేర్కొన్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో పెరిక సంఘం కమిటీలను ఎన్నుకున్నారు. కాగా ఆదివారం జిల్లా అధ్యక్షుడు చుంచు భూమన్న, మండలాధ్యక్షుడు లాసెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పరిచయ, సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కమిటీలు, అధ్యక్షులకు శాలువా కప్పి సన్మానించారు. అలాగే జిల్లా అధ్యక్షుడిని ఆ సంఘం నాయకులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కల్లెడ సర్పంచ్ తిరుపతి, రాష్ట్ర నాయకులు దాసరి సుధాకర్, బేర చక్రపాణి, ఆయా మండలాల అధ్యక్షులు లాసెట్టి శ్రీనివాస్, ముక్కెర శ్రీనివాస్, గ్రామాల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

# కుల రహిత సమాజానికై ఉద్యమిద్దాం




కడెంలో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

కడెం, అక్టోబర్ 1: దేశంలో కుల వ్యవస్థ నిర్మూలనకు ప్రజలు, ప్రజాస్వామిక వాదులు ఉద్యమించాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు టీ శ్రీనివాస్ అన్నారు. మండలకేంద్రంలో కుల నిర్మూలన సదస్సును ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ తీసిన నాయకులు అనంతరం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు టీ శ్రీనివాస్ మాట్లాడారు. ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా కుల వ్యవస్థ భారతదేశాన్ని పట్టి పీడిస్తున్నాదన్నారు. దీనివల్ల ప్రజల మధ్య ఆర్థిక, సామాజిక, రాజకీయ అసమానతలతో వ్యత్యాసాలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత షెడ్యూల్డ్ కులాలపై దాడులు, హింస, ప్రజల మధ్య విద్వేషాలు మరింత పెరుగుతున్నాయని, బీజేపీ కుట్రలను ప్రజలు ఐక్యంగా ఎదుర్కోవాలని ఆయన పిలుపునిచ్చారు. కుల రహిత సమాజానికి మహాత్మా జ్యోతిబాపూలే ఎంతో కృషి చేశారని, ఆయన ఆశయా సాధనకు ఐక్యంగా పాటుపడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి జే రాజు, హరిత, నాయకులు వెంకటనారాయణ, సునారికారి రాజేశ్, గోపి, నర్సయ్య, వెంకటేశ్, వినోద్, కేశవ్, భూక్యా విలాస్, లింగన్న పాల్గొన్నారు.

# ఊరూరా 'స్వచ్ఛతా హీ సేవా'

- వీధులు, పరిసరాలు శుభ్రం చేసిన అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు



దస్తురాబాద్ : మండల కేంద్రంలో రోడ్డును శుభ్రం చేస్తున్న ప్రజాప్రతినిధులు,అధికారులు,నాయకులు

దస్తురాబాద్, అక్టోబర్ 1 : స్వచ్ఛత అందరి బాధ్యతని ఎంపీడీవో విజయ్ భాస్కర్ రెడ్డి అన్నారు. మండలకేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఆదివారం స్వచ్ఛతా సేవా హీ సేవా కార్యక్రమంలో భాగంగా గంట సమయాన్ని కేటాయించి శ్రమదానాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పిచ్చి మొక్కలు తొలగించి, రోడ్లు శుభ్రం చేశారు. ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలతో పాటు,గ్రామాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ దుర్గం సునీతారాజాలింగం, ఆయా గ్రామాల సర్పంచ్‌లు నిమ్మతోట రాజామణి శివయ్య, శంకర్, బాదం నిరోషాలక్ష్మీరాజం, భూక్యా బిల్‌సింగ్, ఒడిసె పోశవ్వ, ఉప సర్పంచ్‌లు వర్దెల్లి గోపాల్, పురెల్లి కొమురెల్లి, ఒడిసె మాణిక్ రావు, వార్డు మెంబర్లు, ఎంపీవో అనిల్ కుమార్, ఏపీవో రవి ప్రసాద్, టీఏలు గోవింద్, వినోద్, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, వీవోఏలు, పంచాయతీ కార్మికులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### కడెం మండలంలో..

కడెం, అక్టోబర్ 1: మండలకేంద్రంతో పాటు గ్రామాల్లో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమా న్ని ఆదివారం నిర్వహించారు. జీపీల ఆధ్వర్యం లో పంచాయతీ సిబ్బంది శ్రమదానం చేశారు. కడెం ఎస్‌బీఐ సిబ్బంది ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని బ్యాంక్ సమీపంలో పరిసరాలు శుభ్రం చేశారు. బ్యాంక్ మేనేజర్ అశోక్, సిబ్బంది హరీశ్, శేఖర్, నవీన్, రాజేశ్, ప్రశాంత్, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

### గ్రామాలను శుభ్రంగా ఉంచాలి

పెంబి, అక్టోబర్ 1: గ్రామాలను శుభ్రంగా ఉంచాలని ఎంపీపీ భూక్యా కవిత అన్నారు. మండలకేంద్రంలో ఆదివారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలకేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామాల్లో చెత్తాచెదారం లేకుండా పారిశుధ్య పనులు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీవో చిక్యాల రత్నాకర్ రావు, పంచాయతీకార్యదర్శి అనిల్, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఖానాపూర్ అటవీశాఖ ఆధ్వర్యంలో ..

ఖానాపూర్ టౌన్, అక్టోబర్1 : అటవీశాఖ ఆధ్వర్యంలో అటవీశాఖ కార్యాలయ ఆవరణలో శ్రమదానం , పారిశుధ్య పనులు చేపట్టారు. ప్రతి ఒక్కరూ పరిసరాల శుభ్రతకు ప్రాధాన్యమివ్వాలని అధికారులు సూచించారు. కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### కడెం అటవీశాఖ ఆధ్వర్యంలో ..

కడెం, అక్టోబర్ 1: ఉడుంపూర్ అటవీరేంజ్ పరిధిలో సిబ్బంది ఆదివారం స్వచ్ఛ తా హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీపూర్ నుంచి దోస్త్‌నగర్ ఐ లవ్ కవ్వాల్ టైగర్ రిజర్వు ఐకాన్ పరిధి వరకు చెత్తను, ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించారు. రేంజ్ అధికారి శంకర్, అధికారులు రవి, ప్రకాశ్, ఉత్తమ్, శంకర్, లచ్చిరాం, నాయకులు ఉన్నారు.



కడెం : సేకరించిన చెత్తతో అటవీశాఖ అధికారులు



పెంబి : మండలకేంద్రంలో చెత్తను తొలగిస్తున్న ఎంపీపీ, అధికారులు

# గౌడ మహాసభలకు తరలిరావాలి

ఖానాపూర్ రూరల్, అక్టోబర్ 1 : ఈనెల 3న నిర్మల్‌లో గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహాసభలను విజయవంతం చేయాలని సంఘం జాతీయ అధ్యక్షుడు అమరవేణి నర్సాగౌడ్ పిలుపునిచ్చారు. పట్టణంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఆదివారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. సమావేశానికి రాష్ట్రానికి చెందిన పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరుకానున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జాతీయ జనరల్ కార్యదర్శి రాగుల సిద్ధి రాములు, జిల్లా అధ్యక్షుడు గుగ్గిల్ల రాజేందర్, శంకర్‌గౌడ్, కసారపు మల్లాగౌడ్, బుర్ర రాజారాం, శంకర్ గౌడ్, దుర్గం వెంకగౌడ్ పాల్గొన్నారు

### పోస్టర్ విడుదల

కడెం, అక్టోబర్ 1: గౌడజన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర మహాసభ పోస్టర్‌ను మండలకేంద్రంలో ఆదివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా గౌడజన హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు అమరవేణి నర్సాగౌడ్, జాతీయ కార్యదర్శి రాగుల సిద్ధి రాములు స్థానిక నాయకులతో కలిసి మాట్లాడుతూ నిర్మల్ జిల్లా కేంద్రంలో మోకుదెబ్బ గౌడ గర్జన పేరిట రాష్ట్ర మహాసభలను నిర్వహించనున్నట్లు కులస్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు జాగిరి శ్రీనివాస్‌గౌడ్, పులి శేఖర్‌గౌడ్, బొంగోని శేఖర్‌గౌడ్, మేడి తిరుపతి గౌడ్, కత్తి రాజాగౌడ్, గంగాధరి సత్యంగౌడ్, పోతుగంటి రాజాగౌడ్, మూల సత్యాగౌడ్‌తో పాటు, కడెం, దస్తురాబాద్ మండలాలకు చెందిన నాయకులు, తదితరులు ఉన్నారు.



ఖానాపూర్ రూరల్ : మాట్లాడుతున్న గౌడ సంఘం జాతీయ అధ్యక్షుడు అమరవేణి నర్సాగౌడ్



కడెం : పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు